క్లుప్తంగా

అయోధ్య అక్షతల ఊరేగింపు



భక్తులకు అక్షతలు అందజేస్తున్న వేద పండితులు

పూసపాటిరేగ: మండలంలోని కోనాడ గ్రామంలో ఆయోధ్య రామమందిరం నుంచి వచ్చిన అక్షతలను శుక్రవారం ఊరేగించారు. ఈ సందర్భంగా వేద పండితుడు వాడ్రేవు నాగరాజుశర్మ మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ అక్షతలు, రాముడి ఫొటోలను పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

అభివృద్ధిపథంలో నడిపించాలి



మాట్లాడుతున్న మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు, తదితరులు

పూసపాటిరేగ: గ్రామ పంచాయతీలను అభివృద్ధిపథంలో నడిపించాలని మండల పంచాయతీ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచ్‌లు, కార్యదర్శులు, వార్డుమెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీలు అభివృద్ధి చెందితే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. పంచాయతీ విధులు, బాధ్యతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్లతో పాటు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మనోధైర్యంతో ముందుకు సాగాలి



దివ్యాంగులకు తోపుడు బండ్లను అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: దివ్యాంగులు మనోధైర్యంతో ముందుకు సాగాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పిలుపునిచ్చారు. దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు నిత్యావసర సరుకులతో పాటు తోపుడు బండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దివ్యాంగులు మనోధైర్యాన్ని కోల్పోకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. దివ్యాంగులను ఆదుకోవడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానానికి ముందుకు రావాలి

- మాతృభూమి సేవా సంఘ అధ్యక్షుడు చిరంజీవి



రక్తదానం చేస్తున్న రక్తదాతలు

విజయనగరం ఫోర్ట్: రక్తదానానికి యువత ముందుకు రావాలని మాతృభూమి సేవా సంఘ అధ్యక్షుడు గద్దె చిరంజీవి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక యూత్ హాస్టల్‌లో మాతృభూమి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా యువత భావించాలన్నారు. నిరంతరం రక్తదాన శిబిరాలు నిర్వహించడం వల్ల రక్తం కొరతను అధిగమించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో రామునాయుడు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఆరోగ్యవంతమైన సమాజం

- ఎంపీపీ కల్యాణి



మెడికల్ కిట్ అందజేస్తున్న ఎంపీపీ కల్యాణి, ఎంపీడీఓ రాధిక, తదితరులు

పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్షతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతోందని ఎంపీపీ మహంతి కల్యాణి అన్నారు. మండలంలోని కందివలసలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మొదటి విడత శిబిరాలను గతేడాది సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు నిర్వహించామని తెలిపారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న రెండో విడత శిబిరాలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మహంతి శ్రీనివాసరావు, సర్పంచ్ దేశెట్టి గణేష్, ఎంపీటీసీ సభ్యుడు చాపల సత్తిబాబు, ఎంపీడీఓ ఎం. రాధిక పాల్గొన్నారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

- ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి

భోగాపురం: క్రీడలతోనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని.. గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మండల పరిషత్ అధ్యక్షురాలు ఉప్పాడ అనూషారెడ్డి అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని దల్లిపేట, రావాడ, గుడివాడ, భోగాపురం గ్రామాల్లో నిర్వహించిన క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ మండల స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుక్రవారం ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండల స్థాయి విజేతలు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, పడాల భానుప్రకాశ్, అప్పురభుక్త పైడినాయుడు, దాసరి చంద్రశేఖర్, కొమ్మూరు సుభోషణరావు, సుందర హరీష్, ఆళ్ల ఉదయబాబు, పోతిరెండి గోపి, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఈఓపీఆర్‌డీ సురేష్, ఈఓ రామకృష్ణనాయుడు, పీడీలు చిన్నారి, నాగన్న, బాలిపల్లి రఘు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



భోగాపురం: మండల స్థాయి విజేతలతో ఎంపీపీ ఉప్పాడ అనూషారెడ్డి, ప్రజాప్రతినిధులు

ముగిసిన క్రీడా పోటీలు

విజయనగరం రూరల్: 'ఆడుదాం... ఆంధ్రా' విజయనగరం మండల స్థాయి పోటీలు ముగిశాయి. ఎంపీపీ మామిడి పర్యవేక్షణలో మండలంలోని కొండకరకాంలో ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా నిర్వహించిన పోటీల్లో పలు గ్రామ సచివాలయాల జట్లు మండల విజేతలుగా నిలిచాయి. ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్‌లో మండల స్థాయి విజేతులుగా నిలిచిన జట్లకు వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు కిలారి రాంబాబు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతి.. రన్నరప్ జట్లకు రూ. 5 వేల చొప్పున ఎంపీపీ అప్పలనాయుడు నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్‌డీ డి.తిరుపతినాయుడు, కొండకరకాం సర్పంచ్ కిలారి రమ్య, ఎంపీటీసీ సభ్యురాలు భోగాపురపు ఈశ్వరమ్మ, గుంకలాం సర్పంచ్ కునుకు నాగరాజు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పీఈటీలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



విజయనగరం రూరల్: క్రికెట్‌లో విజేతగా నిలిచిన నారాయణపురం జట్టు



విజయనగరం రూరల్: కబడ్డీలో విజేతగా నిలిచిన జొన్నవలస జట్టుకు నగదు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు



విజయనగరం రూరల్: కబడ్డీలో విజేతగా నిలిచిన సారిక మహిళల జట్టుతో ఎంపీపీ, తదితరులు

విజేతల వివరాలు

పురుషుల విభాగం:
క్రికెట్‌లో నారాయణపురం, కబడ్డీలో జొన్నవలస, వాలీబాల్‌లో కొండకరకాం, ఖోఖోలో జొన్నవలస, బ్యాడ్మింటన్‌లో నారాయణపురం సచివాలయం జట్లు విజేతులుగా నిలిచాయి.

మహిళల విభాగం:
బ్యాడ్మింటన్‌లో బియ్యాలపేట, కబడ్డీలో సారిక, ఖోఖోలో జొన్నవలస సచివాలయం జట్లు విజేతలుగా నిలిచాయి.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయనగరం: నగరంలోని వివిధ ప్రాంతాలలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ వెంపడాపు విజయలక్ష్మి శుక్రవారం శంకుస్థాపన చేశారు. 40, 44, 45, 46 డివిజన్‌లలో రూ. 86 లక్షలతో రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్లతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రహదారులు, కాలువలు, కల్వర్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం, వార్డు పర్యటనలలో సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన చేపడుతుంటే.. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు బోనెల ధనలక్ష్మి, తాళ్లపూడి సంతోషికుమారి, శైలాడ ఈశ్వరమ్మ, బొద్దూరు గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.



కొబ్బరికాయ కొడుతున్న డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి

రూ. 76 లక్షలతో...

విజయనగరం: నగరంలోని వివిధ డివిజన్‌లలో రూ.76 లక్షలతో నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి శంకుస్థాపన చేశారు. 47, 48, 49, 50 డివిజన్‌లకు చేరుకున్న ఆమెకు స్థానికులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. శంకుస్థాపనల అనంతరం కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ, సమస్యల్లేని నగరంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి కృషి చేస్తున్నారన్నారు. మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, కల్వర్ట్‌ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, డివిజన్ల కార్పొరేటర్లు కంటుభుక్త తవిటిరాజు, కనకల నాగవల్లి, పట్టా ఆదిలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న నగర మేయర్ విజయలక్ష్మి

సాయం చేయడంలోనే సంతృప్తి

విజయనగరం ఫోర్ట్: పేదలకు చేయూతనివ్వడంలోనే సంతృప్తి ఉందని వ్యాపారవేత్త మార్కండేయులు అన్నారు. శుక్రవారం స్థానిక కణపాక అగురవీధిలో 100 మంది పేదలకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గుత్తురు చంద్రశేఖర్, అరసాడ అప్పలస్వామి, వీర్ని తులసీరామ్, కొంద్రు కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

సేవాదృక్పథం కలిగిన వైద్యులకు గుర్తింపు

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం ఫోర్ట్: సేవా దృక్పథం కలిగిన వైద్యులకు సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. పట్టణంలోని తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన ఆధునాతన సిటి స్కానింగ్ మిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వైద్యులు కేవలం వ్యాపార దృక్పథం కాకుండా సేవానిరతి జోడించి సేవలందించాలని సూచించారు. తిరుమల ఆస్పత్రిలో అన్నిరకాల వైద్యసేవలు అందుబాటులో ఉండడంతో జిల్లా వాసులకు ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.డి తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణకాంతి, సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ మహేష్, డాక్టర్ శరత్‌కుమార్‌పాత్రో, డాక్టర్ పీఎస్‌వీ రామారావు, తదితరులు పాల్గొన్నారు.



సిటిస్కాన్ మిషన్ రూమ్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి

దేవరాజు గోపాలకృష్ణ మృతి తీరనిలోటు

విజయనగరం టౌన్: విజయభావన సాహితీ సంస్థ అధ్యక్షుడు దేవరాజు గోపాలకృష్ణ మృతి సాహితీ రంగానికి తీరనిలోటని వివిధ సాహితీ సంస్థలు శుక్రవారం పలు ప్రకటనల్లో తెలిపాయి. ఫ్రెండ్స్ పైనార్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా, కౌముదీ పరిషత్, వాగ్దేవి సమారాధనం, గాంధీ స్మారకనిధి, తదితర సంస్థల్లో ఎనలేని సేవలందించారని విజయభావన సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ. గోపాలరావు తెలిపారు. ఆయన మృతి పట్ల పట్టణ ప్రముఖులు ధవళ సర్వేశ్వరరావు, రవి, డాక్టర్ ఎ.రాఘవరావు, చాగంటి కొండలరావు, ధన్వాడ సుధాకర్, మోదేకుర్తి శ్రీనివాసరావు, టి.మహేశ్వర రావు, ఎన్‌కే.బాబు, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.



దేవరాజు గోపాలకృష్ణ (ఫైల్)

ఆకట్టుకున్న రంగవల్లుల పోటీలు



ఆకట్టుకున్న రంగవల్లులు

విజయనగరం రూరల్: ప్రముఖ ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రమైన రామనారాయణం ప్రాంగణంలో సంక్రాంతి నేపథ్యంలో శుక్రవారం నిర్వహించిన రంగవల్లుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఈ పోటీల్లో సుమారు వంద మంది మహిళలు పాల్గొని తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా ముగ్గులు వేశారు. విజేతలుగా నిలిచిన కె.అరుణ, జె.జ్ఞానప్రసూన, సీహెచ్.కవితలకు ఎన్‌సీఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం పద్మశ్రీ బహుమతులను అందజేశారు.

ఓపీఎస్ అమలు చేయాలి

విజయనగరం టౌన్: రైల్వేలో ఓల్డ్ పెన్షన్ స్కీమ్ (ఓపీఎస్) అమలుచేయాలని కోరుతూ ఈస్ట్‌కోస్ట్ శ్రామిక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు శుక్రవారం స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎస్‌వీజీ ప్రసాదరావు, కార్యదర్శి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ ప్రతినిధులు

కేఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ప్రారంభం



పోటీ పరీక్షల ప్రిపరేషన్ పుస్తకాలను అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్ కాంతారావు

విజయనగరం అర్బన్: యువతకు పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కేఆర్ హెల్పింగ్ హ్యాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయాన్ని తోటపాలెంలో ప్రారంభించామని ట్రస్ట్ చైర్మన్ బి.కాంతారావుయాదవ్ అన్నారు. శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, యువత పోటీపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలన్నారు. అనంతరం కరెంట్ అఫైర్స్ పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దువ్వి హరీష్, బి.కిరణ్‌రమణ పాల్గొన్నారు.

అండగా ఉంటా..


- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు శ్రీనివాసాచారికి అండగా ఉంటామని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి భరోసా ఇచ్చారు. శ్రీనివాసాచారి కొద్ది రోజులుగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కోలగట్ల వీరభద్రస్వామి శుక్రవారం ఆస్పత్రికి వెళ్లి శ్రీనివాసాచారిని పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తిరుమల మెడికవర్ హాస్పిటల్ అధినేత తిరుమల ప్రసాద్, డాక్టర్ కృష్ణకాంతి, తదితరులున్నారు.



శ్రీనివాసాచారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

వివేకానంద జీవితం ఆదర్శప్రాయం



విజయనగరం: స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: సమాజ హితాన్ని కాంక్షించే స్వామి వివేకానంద జీవితం ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. జాతీయ యువజనోత్సవాల సందర్భంగా విజయనగరం కార్పొరేషన్ పరిధిలోని పాల్‌నగర్‌లో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. పాల్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, వివేకానంద జయంతి సందర్భంగా యువజనోత్సవాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. యువతే దేశానికి దిక్సూచన్నారు. కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్, స్థానిక కార్పొరేటర్ దాసరి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో...

విజయనగరం ఫోర్ట్: స్వామి వివేకానంద సందేశాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రసాదరావు అన్నారు. స్థానిక రెడ్‌క్రాస్ సొసైటీ కార్యాలయంలో వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత అంకితభావంతో పనిచేస్తూ, దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. స్వామి వివేకానంద సూచించిన ఆత్మవిశ్వాసం, నమ్మకం, దృఢ సంకల్పంతో యువత ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యం, గౌరీశంకర్, తదితరులు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి..

విజయనగరం: వివేకానంద యువతకు స్ఫూర్తి అని వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-102 గోల్డ్ డోనర్, 42వ డివిజన్ కార్పొరేటర్ పిన్నింటి కళావతి అన్నారు. స్థానిక అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న వాకర్స్ క్లబ్ నడక మైదానంలో వివేకానంద జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికృష్ణా వాకర్స్ క్లబ్ సభ్యులు వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుమారు రెండువందల మంది మహిళలు, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు, తాడ్డి ఆది నారాయణ, పిన్నింటి సూర్యనారాయణ, అరికతోట తిరుపతి రావు, ఐవీ ప్రసాదరావు, ఆర్‌సీహెచ్ అప్పలనాయుడు, గోవింద్, సీహెచ్.రమణ పాల్గొన్నారు.



విజయనగరం ఫోర్ట్: స్వామి వివేకానంద చిత్రపటం ముందు నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్ ప్రసాదరావు, తదితరులు



విజయనగరం టౌన్: మాట్లాడుతున్న కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుబ్బారావు



విజయనగరం: నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

వివేకానందుడి జీవితం ఆదర్శం

డెంకాడ: స్వామి వివేకానందుని జీవితం ఆదర్శమని ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.షణ్ముఖరావు అన్నారు. చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవాన్ని రామకృష్ణ మిషన్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహానికి షణ్ముఖరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివేకానంద జీవితచరిత్ర పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



డెంకాడ: ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వివేకానంద విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎన్ఎస్ఎస్ పీఓ షణ్ముఖరావు

సనాతన ధర్మ ప్రచార శిఖామణి స్వామివివేకానంద

విజయనగరం టౌన్: సనాతన ధర్మ ప్రచార శిఖామణి స్వామి వివేకానంద అని కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుసుమంచి సుబ్బారావు అన్నారు. పూల్‌బాగ్‌లో ఉన్న సరస్వతీ శిశుమందిర్ ఆవరణలో వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏ తరం యువతరానికైనా వివేకానంద స్ఫూర్తి ప్రదాతని తెలిపారు. వాజీ చానల్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. వ్యక్తిత్వ నిర్మాణం, బలమైన ఆత్మవిశ్వాసం యువత అభివృద్ధికి అవసరమని స్వామి చెప్పిన మాటలను గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘ చాలక్ డీవీవీ కృష్ణంరాజు మాట్లాడుతూ, విశ్వ యవనికపై భారతదేశ కీర్తిపతాకాన్ని ఎగురవేసిన స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వంద మంది మహిళలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ కోట్ల సుగుణాకరరావు, డాక్టర్ శ్రీరామ్మూర్తి, ఇమంది సుధీర్, ఇప్పిలి గోపాలకృష్ణ, కంది సీతారాం, కొండల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.